# విస్తారంలో సారం యొక్క సుందరత.....1-5-84

సర్వులను సారస్వరూపంలో స్థితులు చేసేటువంటి బాప్‌దాదా శక్తిశాలి ఆత్మలతో మాట్లాడుతున్నారు :-

బాప్‌దాదా విస్తారాన్ని కూడా చూస్తున్నారు మరియు విస్తారంలో సారస్వరూప పిల్లలను కూడా చూస్తున్నారు. విస్తారమనేది ఈ ఈశ్వరీయ వృక్షం యొక్క శృంగారం మరియు సారస్వరూప పిల్లలు ఈ వృక్షం యొక్క ఫలస్వరూపులు. విస్తారమనేది సదా వైరైటీగా ఉంటుందా? మరియు వైరైటీ రూపం యొక్క వెలుగు సదా బావుంది. వైరైటీ వెలుగు అనేది వృక్షానికి శృంగారాన్నిస్తుంది కానీ సారస్వరూప ఫలం శక్తిశాలిగా ఉంటుంది. విస్తారాన్ని చూసి సదా సంతోషిస్తారు మరియు ఫలాన్ని చూసి శక్తిశాలిగా అయ్యే శుభ ఆశ పెట్టుకుంటారు. బాప్‌దాదా కూడా విస్తారం మధ్యలో సారాన్ని చూస్తున్నారు. విస్తారంలో సారం ఎంత సుందరంగా ఉంటుంది! ఇదైతే అందరికీ అనుభవమే. సారం యొక్క శాతంలో మరియు విస్తారం యొక్క శాతం రెండింటిలో ఎంత తేడా ఉంటుంది! ఇది కూడా తెలుసుకుంటున్నారు కదా! విస్తారం యొక్క విశేషత విస్తారానిదే మరియు విస్తారం కూడా అవసరం కానీ సారస్వరూప ఫలానికే విలువ ఉంటుంది. అందువలనే బాప్‌దాదా రెండింటినీ చూసి సంతోషిస్తున్నారు. విస్తారరూపి ఆకులంటే కూడా ఇష్టమే. పువ్వులంటే కూడా ఇష్టమే, ఫలాలంటే కూడా ఇష్టమే. అందువలనే బాప్‌దాదా కూడా పిల్లల సమానంగా సేవాధారి అయ్యి కలుసుకునేటందుకు రావాల్సి ఉంటుంది. ఎప్పటి వరకు సమానంగా అవ్వరో సాకార కలయికను జరుపుకోలేరు. విస్తార ఆత్మలైనా, సారస్వరూప ఆత్మలైనా ఇద్దరు బాబా వారిగా అయ్యారు అంటే పిల్లలుగా అయ్యారు అందువలన బాబాకి నెంబర్‌వారీ పిల్లలందరికీ భావనకు ఫలం ఇవ్వాల్సి ఉంటుంది. భక్తులకే భక్తికి ఫలంగా అల్పకాలిక ప్రాప్తి లభిస్తున్నప్పుడు, అధికారి పిల్లలకు ప్రాప్తి తప్పకుండా లభిస్తుంది.

ఈరోజు మురళి చెప్పేటందుకు రాలేదు, దూర, దూరాల నుండి వచ్చినవారిని కలుసుకునేటందుకు ప్రతిజ్ఞ నిలుపుకునేటందుకు వచ్చాను. కొందరు కేవలం ప్రేమతో కలుసుకుంటున్నారు, కొంతమంది జ్ఞానంతో కలుసుకుటున్నారు, కొంతమంది సమాన స్వరూపంతో కలుసుకుంటున్నారు. కానీ బాబా అయితే అందరినీ కలుసుకోవాల్సిందే. ఈరోజు అన్ని వైపుల నుండి వచ్చిన పిల్లల యొక్క విశేషతను చూస్తున్నారు. ఒకటి, ఢిల్లీ యొక్క విశేషతను చూస్తున్నారు. ఢిల్లీ సేవ యొక్క ఆదిస్థానం మరియు ఆదిలో కూడా సేవాధారులకు సేవ కొరకు యమునాతీరమే దొరికింది. యమునాతీరానికి వెళ్ళి సేవ చేసారు కదా! సేవా బీజం కూడా ఢిల్లీలో యమునాతీరంలోనే ప్రారంభమయ్యింది మరియు రాజ్యమహల్ కూడా యమునా తీరంలోనే ఉంటుంది. అందువలనే గోపీవల్లభుడు, గోప, గోపకులతో పాటు యమునా తీరానికి కూడా మహిమ ఉంది. బాప్‌దాదా స్థాపన యొక్క శక్తిశాలి పిల్లలను టి.వి లో చూస్తున్నారు. ఢిల్లీ వారి యొక్క విశేషత, వర్తమాన సమయంలో కూడా ఉంది మరియు భవిష్యత్తులో కూడా ఉంది. సేవకి పునాదిస్థానం మరియు రాజ్యానికి కూడా పునాది. పునాది స్థానం యొక్క నివాసీలు ఇంత శక్తిశాలిగా ఉన్నారు కదా! ఢిల్లీ వారిపై సదా శక్తిశాలిగా ఉండే బాధ్యత ఉంది. ఢిల్లీ నివాసి నిమిత్త ఆత్మలకు సదా ఈ బాధ్యతాకిరీటం పెట్టబడి ఉంది. ఎప్పుడు కిరీటం తీసేయటం లేదు కదా! ఢిల్లీ నివాసీయులు అంటే సదా బాధ్యతా


Created by Universal Document Converter

కిరీటధారులు. ఢిల్లీ వారి విశేషత అర్థమైందా! సదా ఈ విశేషతను కర్మలోకి తీసుకురావాలి. మంచిది. రెండు, కర్ణాటక వారు కూడా ప్రియమైనవారు. వారు భావన మరియు స్నేహం యొక్క నాటకాన్ని బాగా చూపిస్తున్నారు. ఒకవైపు అతి భావన మరియు అతి స్నేహి ఆత్మలు. రెండవవైపు, ప్రపంచంవారి లెక్కతో చదువుకున్నవారు, ప్రఖ్యాతమైనవారు కూడా కర్ణాటకాలో ఉన్నారు. కనుక భావన మరియు పదవి యొక్క అధికారం రెండూ ఉన్నాయి.అందువలనే కర్ణాటక నుండి ధ్వని ప్రతిధ్వనిస్తుంది. ఈ భూమి ధ్వనిని ప్రతిధ్వనింపచేసింది. ఎందుకంటే వి.ఐ.పిలు అయినప్పటికీ భావన మరియు శ్రద్ధ ఉన్నటువంటి భూమి కనుక నిర్మాణంగా ఉంది. అది సహజ సాధనంగా అవుతుంది. కర్ణాటక భూమి ఈ విశేషకార్యానికి నిమిత్తమై ఉంది. కేవలం మీ యొక్క ఈ విశేషతను భావన మరియు నిర్మాణం రెండింటినీ సేవలో వెంట ఉంచుకోండి. ఈ విశేషతను ఏ వాతారణంలో కూడా విడిచిపెట్టకండి. కర్ణాటక నావకి ఈ రెండు తెడ్డుల వంటివి. ఈ రెండింటినీ వెనువెంట ఉంచుకోవాలి. సేవాపునాది భూమి యొక్క విశేషత యొక్క సఫలతను చూపిస్తుంది. రెండింటి సమానత పేరుని ప్రసిద్ధం చేస్తుంది. మంచిది.

సదా స్వయాన్ని సారస్వరూపంగా అంటే ఫలస్వరూపంగా తయారుచేసుకునేవారికి, సదా సారస్వరూపంలో స్థితులై ఇతరులను కూడా సారస్థితిలో స్థితులు చేసేవారికి, సదా శక్తిశాలి ఆత్మ, శక్తిశాలి స్మృతిస్వరూప, శక్తిశాలి సేవాధారులు, ఇలా సమాన స్వరూపంగా అయ్యి కలయిక జరుపుకునే శ్రేష్టాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## పరమాత్మ యొక్క అన్నింటికంటే మొదటి శ్రేష్టరచన - బ్రాహ్మణులు......3-5-84

మనోభిరాముడైన బాప్‌దాదా తన యొక్క బ్రాహ్మణ పిల్లలతో మాట్లాడుతున్నారు -

ఈరోజు రచయిత బాబా తన యొక్క రచనను, దానిలో కూడా మొదటి రచన అయిన బ్రాహ్మణపిల్లలను చూస్తున్నారు.అందరికంటే మొదటి శ్రేష్టరచన బ్రాహ్మణ శ్రేష్టాత్మలైన మీరే అందువలనే అన్ని రచనల కంటే ప్రియమైనవారు. బ్రహ్మ ద్వారా ఉన్నతోన్నతమైన రచన ముఖవంశావళి మహానాత్మలు, బ్రాహ్మణాత్మలు.దేవతల కంటే కూడా శ్రేష్టంగా బ్రాహ్మణాత్మలే మహిమ చేయబడ్డారు.బ్రాహ్మణులే ఫరిస్తా నుండి దేవతగా అవుతారు కానీ బ్రాహ్మణజీవితం ఆదిపిత ద్వారా సంగమయుగీ ఆదిజీవితం. ఆది సంగమయుగీవాసి జ్ఞానస్వరూప త్రికాలదర్శి, త్రినేత్రి బ్రాహ్మణాత్మలు.సాకార స్వరూపంలో సాకారసృష్టిపై ఆత్మ మరియు పరమాత్మల కలయిక మరియు సర్వసంబంధాల ప్రీతి యొక్క రీతి యొక్క అనుభవం, పరమాత్మ అవినాశి ఖజానాలకు అధికారి సాకార స్వరూపంలో బ్రాహ్మణులకే లభిస్తుంది. ఈ పాట కూడా బ్రాహ్మణులదే, మేము చూసాము, మేము పొందాము బ్రహ్మ ద్వారా శివబాబాని అని.ఇది దేవతాజీవితం యొక్క పాట కాదు. సాకారసృష్టిలో ఈ సాకారి నేత్రాల ద్వారా ఇద్దరి తండ్రులను చూడటం, వారితో కలిసి తినటం, త్రాగటం, నడవటం, మాట్లాడటం, వినటం, ప్రతి చరిత్రను అనుభవం చేసుకోవటం, విచిత్రుడుని చిత్రంలో చూడటం ఈ శ్రేష్టభాగ్యాలన్నీ బ్రాహ్మణజీవితానివే.


Created by Universal Document Converter